# వైలెట్ కలర్ వెరైటీ షర్ట్

రచన: 'స్వప్నశ్రీ'

ఏమండీ! నిర్మల్ బాబు పుట్టినరోజండీ! సంవత్సరం పోయి రెండోయేడు ప్రవేశించింది. బుజ్జోడికి 'రడీ మేడ్ డ్రస్, కాస్ట్లీ' తీసుకురాండీ అంటూ కాఫీ అందిచ్చింది నిశ్చల-సోఫాలో కూర్చొని ఫైల్స్ 'వెరిఫై'చేసుకుంటున్న భర్తకు.

'ఇంత అర్జంటుగా చెప్తున్నావేంటోయ్' అడిగాడు స్వచ్ఛంద్ స్వరూప్ భార్య మాటలకు అచ్చెరువొందుతూ.'

'అసలు గుర్తులేదండీ! ప్రక్కనున్న ఓల్డ్ క్యాలెండరులో రౌండుమార్కు చూస్తే గుర్తొచ్చిందండీ'

'నాకూ గుర్తులేదోయ్! సుబ్బడ్ని పిలూ! ఆఫీసుకు లీవ్ లెటర్ పంపుతా-యీలోగా బాబు నీవు టాయిలెట్ అవ్వండి-బజారు వెళ్దాం' అంటూ లేచాడు స్వచ్ఛంద్ స్వరూప్.

'ఏం చక్కటి నటనా! నాకు తెలియకుండానే అన్నీ జరిపి...' అంటూ ఆగి తన స్వగతం చివర మరోమాట అంది- ఎలాగైనా మీరిద్దరూ ఒకటే. నేనేగా వేరు? చెప్పి చెయ్యాలా ఏంటి-నే సవ్వతనో?

'నిశీ సూటిపోటి మాటల్తో నన్నెందుకు బాధిస్తావ్? ఏముయ్యిందో సావధానంగా చెప్పూ' అనునయంగా అడిగాడు స్వచ్ఛంద్ ఆమెను సమీపిస్తూ.

'నిజంగా! మీకేం తెలియదా?' రెట్టించింది.

'నీవనే మాటలు నాకసలర్థం కావటం లేదూ-ఏమిటో విపులంగా వివరించూ' అని ఆమె భుజంపై లాలనగా చెయ్యి వేశాడు స్వచ్ఛంద్ స్వరూప్.

నిశ్చల భుజాన్ని అమర్యాదగా విదిలించుకుంది.

'మీ డైలాగ్ ఉచ్ఛరణ, నేచురాల్టీ వుట్టిపడే మీ నటన అమోఘం-చూచిన నన్నే స్వభావసిద్ధంగా మయమరిపిస్తున్నారు' అంటూ సీరియస్ గా బీరువా వైపు నడిచింది నిశ్చల.

సర్వెంట్ సుబ్బడి రాకను గమనించి శెలవు చీటీ యిచ్చి 'ఫైల్స్'క్రమ పద్ధతిలో సర్దుతూ, ఇంపార్టెన్స్‌ను గుర్తిస్తున్నాడు స్వచ్ఛంద్. నిశ్చల బీరువాలో వోమూలనుండి 'వైలెట్ కలర్ షర్ట్' ని చూపించింది.

'న్యూడ్రస్సా! ఏమిటీ' ఫైల్స్‌ముగింపులో నిమగ్నుడయ్యాడతడు.

చిరచిర లాడుతున్న భార్యను చూచి......'దీనికేనా రాణీగారు రౌద్ర రూపం దాల్చింది...ఎక్కడుందీ' హాస్యాస్పదంగా మాటల దోరణి మార్చాడు స్వచ్ఛంద్ స్వరూప్.

'ఎక్కడోనా! భవదీయ బీరువాలోనే' తగిన మోతాదులో.

'మదీయ బీరువా తెఱచుటకు భవదీయవసరమేమి?'

'దోబి'నిన్న బట్టలు తెచ్చాడు. మీరు వచ్చేసమయానికి ధూళిపడి మలినమగుతాయని బీరువాలో సర్దాను-అప్పుడు అడుగున పాకెట్టులో ఇవి వున్నాయి'

'అయితే ఇదివఱకు 'దోబి' తెచ్చినప్పుడు మనబట్టల్లో కలసి వచ్చేసిందేమో? న్యూడ్రెస్ తెస్తాగా.' సమన్వయించాడు.

నిశ్చల సున్నిత హృదయం యీ చిన్న విషయమునకెంత నొచ్చిందో? నేనేమి ఆవేశపడలేదు కదా! ఎంత సాధువైన 'నిశీ' 'ఇలా అడిగిందే' అని తెలుసుకోకుండానే తొందరపడ్డాను. కొంపదీసి దురుసుగా ప్రవర్తించితినా! ఏమి?-మొదలుగా రేగుతున్న హృదయావేదనతో స్వచ్ఛంద్-తమాషాగా కసిరింపులుండాలి లేకుంటే ఏం సరదాగా వుంటుంది సంసారం' అంటూ సమర్థించుకున్నాడు.

'మీరు అలసిపోయారు-వంట పనులతో 'రెస్టు' తీసుకోండి. నిర్మల్, నేను 'షాపింగ్' కెళ్ళొస్తాం' చమత్కారంతో భార్యామణి నోమారు క్రీగంట చూచి కదిలాడు స్వచ్ఛంద్:

నవీన దుసులు ధరించిన కుమారునితోపాటు నలుగురు మిత్రులతో వేంచేశారు స్వచ్ఛంద్ గారు. స్నేహితులతో విందారగించిన తరువాత పిచ్చాపాటిలో బడ్డారు స్వచ్ఛంద్ జీ. క్రీడా, సినీ, రాజకీయ సంభాషణలతో యిట్టే ఆసన్నమయ్యింది టీ సమయము.

నిశ్చల వంటపాక శాస్త్రవిద్యా నైపుణ్యతను ప్రశంసించుచు అధికముగా అల్పాహారములు సేవించసాగిరి స్వచ్ఛంద్ మిత్రబృంధం. స్పెషల్ గా తయారుచేసినా అల్పాహారములను స్వీకరించిన పిదప, స్నేహితులను సాగనంపి, విశాఖ బీచ్ వైపు నిశ్చల, నిర్మల్ బాబులతో బయల్దేరాడు స్వచ్ఛంద్ స్వరూప్.

♦ ♦ ♦

'కలక్టరేట్' బంగాళా; కింగ్ జార్జ్ హాస్పిటల్, నావల్ బేస్ దాటి లయన్స్ క్లబ్ చే నిర్మించబడిన

చిల్డ్రన్స్ పార్క్‌ను దర్శించి బీచ్‌లో ఆసీనులయ్యారు నిశ్చల స్వచ్ఛంద్‌లు నిర్మల్ బాబుతో.

నూతన దంపతులు, చూపరులకు ప్రేమికులనిపించేలా నున్న యువజంటలు అక్కడక్కడ కూర్చొని ముచ్చటిస్తూ ఆ మైదానమునకు క్రొత్త అందాన్ని చిలకరిస్తున్నాయి. యూనివర్సిటీ (లేడీ) స్టూడెంట్స్ కొందరు కెరటాలతో ఆడుకుంటున్నారు. వేరు శెనిగలు, బటానీల బుట్టలతో ఆ గుంపు దగ్గరనుండి యీ గుంపుదగ్గలకు, అన్ని చోట్లకు 'బిజీ'గా తిరుగుతున్నారు అమ్ముకునే కుర్రవాళ్లు.

సముద్రం మీదకు వేర్వేరు రంగులలో కోణాలు మారుస్తూ ప్రసరించబడుతూన్న 'పవర్‌ఫుల్' ఫోకస్ లైట్స్‌కు అనుగుణంగా అతివేగంగా తిరుగుతూన్న నావల్ ట్రయినింగుబోటు, దూరాన ఓడలు సంధ్య వేళలోనే లైట్లు వెలిగించబడి తాజ్‌మహల్ 'షే'లో ఒకటి, గోపురం ఆకారంలో మరొకటి కన్పడుతూ చూచే వారికి అనిర్వచనీయమైన అనుభూతిని కల్గిస్తున్నాయి. కెరటాలు బండల మీదుగా పారుతూ నీటి జల్లులను విరజిమ్ముతూ చెంతనున్న వార్ని వొడలను జలదరింపజేస్తున్నాయి.

'షర్ట్ చాల బాగుందండీ' అంది నిశ్చల నిర్మల్ చేతికున్న బంగారు రిస్ట్‌వాచీని సరిచేస్తూ.

'ఆ స్తమానం ఆ వాచీ వుంగరం వున్న చేతినే చూస్తుంటావ్. ఎలాగైతే మాం పెట్టాంగతే _ మీ అమ్మగారు' సాగదీసాడు తమాషాగా స్వచ్ఛంద్.

వనితల కెందుకో నగలంటే మోజు. స్త్రీలందరికిది సహజ బుద్దేమో? క్రిష్టియన్స్‌లో కొందరు మహిళలు ఆభరణాలే ధరించరూ_అయితే కొందరికే నగలమీద వ్యామోహం వుంటుందేమో_కుమారుని నవనీత హస్తాన్ని ముద్దుపెట్టుకుంటూ భార్య తృప్తికోసం_

'చంటీ! మీ అమ్మమ్మగారు పెట్టిన వాచీ చాల బాగుంది కద్రా' అన్నాడు స్వచ్ఛంద్.

'మీ మాటలకేం కానీ యీ 'మోడల్' 'షర్ట్'ను నేనింతవర కెక్కడా చూడలేదు. ఏ షాప్‌లో కొన్నారు' అంటూన్న నిశ్చల మాటలకు ఉలిక్కిపడి రడీమేడ్ షర్ట్‌ను చూచాడు స్వచ్ఛంద్. మెడ దగ్గర 'స్టైల్ సెంటర్' అని వుంది. రంగులు మారుతున్న వదనంతో 'షర్ట్'ను తదేకంగా చూడసాగాడు స్వచ్ఛంద్.

భర్త వాలకం ఏమి అర్థంకాక తెల్లమొహం వేసి చూస్తుంది నిశ్చల. చంద్రగోళం కక్ష్యలో రాకెట్ భ్రమణం వలె గతస్మృతులు స్వచ్ఛంద్ మస్తిష్కంలో తిరుగ సాగాయి.

స్వచ్ఛంద్ బి. యస్. సి ఫైనలియర్‌లో ఫ్రండ్స్‌లో 'జాలీ'గా కబుర్లు చెప్పుకుంటూ కులాసాగా కాలం వెళ్ళబుచ్చుతున్న రోజులు. సి. బి. జెడ్ గ్రూప్ అగుటచే ప్రాక్టికల్ క్లాసులు లేబ్‌లలో ముమ్మరంగా సాగుతున్నాయి.

వరంగల్ నుండి 'ట్రాన్స్‌ఫరై' కాలేజిలో చేరిన నిరజిత, 'కెమిస్ట్రీ లెబొరేటరీ'లో (లేడీస్ బేచ్‌లలో ముమ్మరంగా సాగుతున్నాయి.

వరంగల్ నుండి 'ట్రాన్స్‌ఫరై' కాలేజిలో చేరిన నిరజిత, 'కెమిస్ట్రీలెబొరేటరీ'లో (లేడీస్ బేచ్‌లలో ఖాళీ లేక) బేచ్ మేట్‌గా పరిచయమైంది స్వచ్ఛంద్‌కు. యీ పరిచయం రానురాను పెరిగి ప్రేమబంధాలతో బంధించి వేసింది యిరువురిని. కాలేజి విడిచిన తర్వాత గార్డెన్, బస్‌స్టాప్‌లు వారి ప్రణయాలయాలు. 'లేబ్' క్లాసులకు ఎగనామం పెట్టి మేట్నీలకు స్వేచ్ఛగా వెళ్ళసాగారు స్వచ్ఛంద్, నిరజితలు_'సిటీ టేబుల్ టెన్నిస్' టోర్నమెంట్‌లో 'మిక్స్‌డ్ డబుల్స్' 'టీమ్'గా కాలేజీని 'రిప్రజెంట్' చెయ్యటం వారిని మరింత సన్నిహితులను గావించింది.

దసరాపండుగ సెలవులు వచ్చి, యెడబాటుతో ఒకరిపై నొకరికి ప్రేమానురాగాలను అత్యధికంగా పెంపొందించాయి. కాలేజి తెరువబడింది. పదిహేనురోజులు ప్రేయసీప్రియులకు ముఖాలు కనబడక, శల్యమైన శరీరంతో 'రజీ! నేనుండలేను' అంటూ ప్రియురాలిని ఆలింగనం కావించాడు స్వచ్ఛంద్ స్వరూప్.

'ఉష్! ఇది కాలేజండీ' అంది నిరజిత సిగ్గుతో.

'ఎవరు రారుగా నీతో మాట్లాడుకోవచ్చనే ఆశయంతో నేను 'నైన్ ఓ క్లాక్' కొచ్చాను.'

'నేను అదే శతియంతో ముందు వచ్చాను-ఫ్రండ్స్‌ను కలుసుకోవాలి' అని వంకపెట్టి' అంది నిరజిత నాకే పైచేయి అన్నట్లు.

'రజీ! మన మేరేజ్ ఎప్పుడూ...?'

ముందు డిగ్రీలు చేతికి రానివ్వండి. తరువాత......

'మాట్లాడలేకపోయింది నిరజిత సిగ్గుతో. ఒకొక్కరుగా కాలేజి కరుదెంచుటతో సంభాషణ ఆపి క్లాస్ రూమ్ వైపు నడిచారు.

ప్రతిరోజు క్లాసులో స్వచ్ఛంద్ చూపులు నిరజిత పైనే ప్రసరించి, ఊహాలోకాలలో విహరిస్తూ 'మైండ్ యీజ్ అబ్సెంట్ బట్ బాడీ యీజ్ ప్రజంట్' అన్నట్లు 'మైల్డ్'గా వుండేవాడు. 'లెక్చరర్స్' ఎక్కడ పనిగట్టారనే భయంతో 'లెసన్స్'పై శ్రద్ధచూపించేది నిరజిత, అయినా ప్రణయగాధ వారి చెవులకు సోకింది,

ఫైనల్ యియర్ స్టూడెంట్స్ అందులోనూ ప్రభుత్వకళాశాల అగుటచే ఎవరు ఏం చేయలేదు.

ప్రేమగీతాలతో ప్రణయరాగం నిరాటంకముగా సాగిపోయింది. డిశంబర్ నెలవచ్చింది. పరీక్షలు, ప్రాక్టికల్స్ ముగిసాయి. 'క్రిస్టమస్ 'హాలిడేస్' ఇవ్వబడ్డాయి, తృతీయసంవత్సరము విద్యార్థులు బొటానికల్ టూర్'కు వెళ్ళితీరాలి అనే రూల్‌తో పాటు సెక్షనల్స్ కోసం 'కంపల్సరీ'గా బయల్దేర నిశ్చయించారు మద్రాస్-బెంగుళూర్‌ల మీదుగా తుంగభద్రా డామ్‌కు.

సౌత్ ఇండియా టూర్‌కు 'ట్రెయిన్' కంటే బస్ మీద 'కన్వీనియంట్'గా వుంటుంది. మన యిచ్ఛవచ్చినట్లు బయల్దేరవచ్చును, అనే ఆశయంతో బస్‌లో బయలుదేరింది ఫైనల్ సి. బి. జెడ్.

'త్వరలోనే విడిపోతాం! యీ గోల్డెన్ కాలేజీ లైఫ్'నుండి నిష్క్రమిస్తాం' అనే సదుద్దేశంతో 'లేడీస్' జెంట్స్‌తో, ఆ టూర్ నిశ్చల, స్వచ్ఛంద్‌లకు హనీమూన్‌లా వుంది. మన్మధ బాణాలు వారిలో చాల సోషల్‌గా మూవ్ అయ్యారు టూర్‌లో స్వైరవిహారం చేయసాగాయి. బెంగుళూర్ చేరుకున్నారు. మ్యూజియమ్, కబ్బన్ పార్క్, బృందావన్ గార్డెన్స్' 'సబ్జక్ట్ కన్సెర్న్డ్' ఆర్టికిల్స్ చూచిన తర్వాత సిటీని చూచుటకు గ్రూపులుగా వెళ్తున్నారు.

లేడిస్ అంత సిద్ధబడి నిరజితకోసం ఎదురు చూస్తున్నారు,

నీరూ! తొందరగారావే-అంతా నీకోసం చూస్తున్నారే అంటూ స్నేహబృందాన్ని వదిలి రూమ్‌లో ప్రవేశించింది నిరజిత డియరెస్ట్ ఫ్రెండ్ నళినీ స్వరూపిణి.

'నీరూ! మనతో ఎందుకు వస్తుందే ప్రియుడితో విహరిస్తుందిగాని నీవు రావే స్వరూపీ' అంటూ గదిలోనికి అడుగెట్టిన 'నళినీ స్వరూపిణి' పట్టుకు లాక్కెళ్ళింది నిరజిత డియర్ ఫ్రెండ్ సత్య.

'పోవే' సిగ్గుపడుతూ అంది నిశ్చల.

అనుకున్న 'ప్రోగ్రామ్' ప్రకారం లేట్ అయినందుకు చిరాకు ప్రదర్శించాలని నిరజితను చూచి పరాకులో పడిన 'స్వచ్ఛంద్'ను పట్టుతూ ఎక్కడికి వెళ్దాం? అంది నిరజిత.

'సినిమాలు ఎక్కడైనా చూడొచ్చుగా-బెంగుళూరు బజార్' 'ఫెమండ్రస్'గా వుంటుందట'.

'అలాగే కానియ్యండి' అంటూ అడుగులు ముందుకు వేయసాగింది.

నిశ్శబ్దం సారధ్యం వహిస్తూ ప్రణయజంటను ముందుకు నడిపిస్తూంది.

'రజీ పిలిచాడు స్వచ్ఛంద్ దిక్కులు చూస్తున్న నిరజితను.

'ఏమిటండీ!

'బెంగుళూర్ ఫేమస్'హోటల్ ద్వారకాను విజిట్ చేద్దామా?

'మీ అభీష్టాన్ని ఎప్పుడైనా కాదన్నానా అనిప్రియునితో హోటల్‌లోనికి అనుసరించింది నిరజిత. ఫర్నిచర్, హోటల్ ఎరెంజ్ మెంట్స్ చూస్తుంటే సినిమాలలో హోటళ్లు కళ్ళముందు కదలాడ సాగాయి. సర్వింగ్ అంతా 'ఎలక్ట్రిక్ సిస్టమ్' ద్వారానే జరుగుతూంది. టిఫిన్, కాఫీ సేవించి హోటల్‌నుండి బయట కొచ్చారు నిరజిత స్వచ్ఛంద్ లు. నడుస్తూ నడుస్తూ కన్పడిన 'ఫాన్సీ ఫేవరిట్ షాప్‌లో కళ్ళి బాంగిల్స్, లేటెస్ట్ స్టైల్ బ్రాసరీస్ తీసుకున్నది. సొమ్మియిస్తున్న నిరజితను వారించి బలవంతంగా డబ్బుయిచ్చాడు స్వచ్ఛంద్-అచ్చటి ప్రజల ఆచార వ్యవహారాలు, వాండర్స్ గురించి తర్జనభర్జనలు జరుపుతూ నడవసాగారు.

'ఏవండీ! ఫైవ్ స్టోరీస్ బిల్డింగ్ 'మోడల్ ప్లాను వండర్ ఫుల్‌గా వుందండి! ఇంత పెద్ద 'ఏరియా' హోటల్ 'అశోకా' కు కేటాయించబడిందే! అప్పుడే రెండతస్తులు పూర్తయ్యాయో!......

'అయితే మన పెళ్లయిన తర్వాత బాబుతో వద్దాం. అప్పటికి తయారవుతుంది కూడ అంటున్నాడు స్వచ్ఛంద్ నిరజిత్ వాక్యసంపూర్తిలోనే - నవ్వురేఖలు ప్రస్ఫుటించాయి యిద్దరి ముఖారవిందాలలో. స్టైల్ సెంటర్ రెడిమేడ్ షాప్‌ను సందర్శిద్దామా 'ఆ వెరైటీ షర్ట్ చాలబాగుంది' అన్నాడు స్వచ్ఛంద్.

'మాయింట్లో పసిపాపలు, కనీసం తమ్ముళ్లు, చెల్లెల్లు కూడా లేరు. మీకుంటే కొనండి'

'ఐ యామ్ ఓన్లీ ది ఎంపొరర్ టు మై ఫేమిలీ' గంభీరంగా అన్నాడు.

'మరి ఎందుకా రడీమేడ్ షర్ట్?'

'ఆ వైలెట్ కలర్ వెరైటీషర్ట్'చాల బాగుంది రజీ! నన్ను బాగా ఆకర్షిస్తుంది...ప్లీజ్ కమాన్

♦ ♦ ♦ ♦

ఏమిటో మీరు మరీను...సిగ్గుపడుతూ నవ్వేసింది నిరజిత.

నిరజిత స్వచ్ఛంద్‌లు షాప్‌లోనికి ప్రవేశించారు.

అన్ని 'షర్ట్స్ చూపిస్తున్నారు షాప్ కీపర్ హెల్పర్ల సహాయంతో. కొన్ని 'వెరైటీషర్ట్' చూపించటం

(తరువాయి 18వ పేజీలో)

(13వ పేజీ తరువాయి)

లేదు. స్వచ్ఛంద్ పట్టుబట్టి ఆదేశావలనటంతో విధిలేక ధనాశతో ఎక్కువ ధరకిచ్చాడు షాప్ కీపర్. యీవినింగ్ షేర్ ముగిసింది. ఒక్కొక్కళ్లు తమతమ ఆర్టికల్స్‌తో 'లాడ్జింగ్ రూమ్స్'కు చేరుకున్నారు. డైనింగ్ రూమ్‌లో కంపెనీగా 'మీల్స్' పూర్తిచేసి వారి వారి విశేషాలు చెప్పుకోసాగారు-కొనిన వస్తువులను చూపిస్తూ లేడిస్-జంట్స్ 'ప్లేయింగ్ కార్డ్స్' ఆడసాగారు.

'వైలెట్ కలర్ షర్ట్'ను చూచి రంగులు మారుతూన్న మిత్రురాండ్ర మోములను చూచి 'ఏదోవొటి అని గేలి చేస్తారు' అని గుర్తించి మా అక్కకొడుక్కే అని అందంగా వోచిన్న అబద్ధం ఆడింది నిరజిత.

'అక్క కొడుక్కయితే అంత 'కాస్ట్లీది ఎందుకు కొంటావులే ఒకరు.

'మీకు పుట్టబోయే బాబుకు లేవే' మరొకరు.

'ఏమైనా యిదా' ఇంకొకరు.

పెళ్ళికాందే ఏం పలుకులే అంటూ మరొకరు అనసాగారు

'పెళ్లవుతుంది లేవే' అని ఆశీర్వదించింది నిరజిత మిత్ర బృందం.

'ఫోండివే' అంటూ మురిసిపోయింది.

జరిగినదంతా పూసగ్రుచ్చినట్లు స్వచ్ఛంద్‌కు వివదపరిచింది నిరజిత:

'అననివ్వు మనకు ప్రాప్తించేదేగా' అన్నాడు. పరీక్షలు, ప్రాక్టికల్స్ ముగిశాయి. 'సమ్మర్ వెకేషన్' స్వచ్ఛంద్ నిరజితల ప్రేమవ్యూహాన్ని భేదించింది.

♦ ♦ ♦ ♦

అనివార్య కారణాలవలన నిరజిత పెద్దల బలవంతాన మరోవివాహం చేసుకోవాల్సి వచ్చింది. నిరజిత ధ్యాసలో విచారంగా వున్న స్వచ్ఛంద్‌కు ఉద్యోగం వచ్చింది. దానితో నిశ్చలకు అమ్మడు పోయాడు వేలకట్నంతో.

చమర్చిన నయనాలతో చింతిస్తున్న భర్త వదనాన్ని చూచి నిశ్చల-'ఎక్కడ కొన్నారండి' అడిగింది ఆతృతతో.

'మరువలేని పవిత్ర ప్రేమ తపనలోనున్న స్వచ్ఛంద్ మాటలకి 'ఎలక్ట్రిక్ షాక్' తిన్నవాడిలా అన్నాడు. 'వైలెట్ కలర్' వెరైటీ షర్ట్.

'కథాంజలి'లో వెలువడే కథలన్నీ కేవలము కల్పితము, ఎవరినీ ఉద్దేశించి వ్రాసినది కాదు. రచయితల రచనలకు ఏమాత్రమూ మేము బాధ్యులముకాదు. —సంపాదకుడు


# ప్రజారంజని

*

పరస్పరం సంఘర్షించిన శక్తులలో చరిత్ర పుట్టెను! ప్రధాన సంపాదకులు: చిత్రభాను. సంపాదక వర్గం: శ్రీ వసంతరావు వేంకటరావు, శ్రీ కోడూరు శ్రీరామమూర్తి, శ్రీ అలజంగి తమ్మినాయుడు, శ్రీ తాండ్ర కూర్మారావు, శ్రీ తాళ్ళపూడి వెంకటరమణ.

'ప్రజారంజని' శ్రీకాకుళం జిల్లా రచయితల ఏకైక తెలుగు సాహిత్య మాస పత్రిక.

శ్రీ శ్రీ ముఖ చిత్రంతో, శ్రీ శ్రీ పై రాచకొండ విశ్వనాథ శాస్త్రిగారి వ్యాసంతో; కోడూరు శ్రీరామమూర్తి, ఆకుండి నారాయణమూర్తి, భూషణంగార్ల కథానికలతో; వంగపండు-ప్పలస్వామి, అలజంగి తమ్మినాయుడు (చేతన) వసంతరావు వేంకటరావుగార్ల సాహిత్య - రాజకీయ - వైజ్ఞానిక వ్యాసాలతో; వరవర రావు, పోతుకూచి సాంబశివరావు, పైడిపాటి సుబ్బరామశాస్త్రిగార్ల కవితలతో; సినీరంజని, బాలరంజని. మహిళారంజని, క్రీడారంజని, వైజ్ఞానికలోకం, పొలిట్రిక్స్, ఉత్తరాయణం. గ్రంథ సమీక్ష - యిత్యాది పదహారు శీర్షికలతో పలు వన్నెల చిన్నెలతో జనవరి ఒకటవ తేదీన ప్రజారంజకంగా 'ప్రజారంజని' ఆవిర్భవిస్తోంది.

అన్ని వివరాలకు: ఎడిటర్, ప్రజారంజని (సాహిత్య మాస పత్రిక) నాగూరు, పార్వతీపురం, (S. E. Rly)